ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పెంచాలి

కలెక్టరేట్, జనవరి 31 : కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పెంచాలని బీఆర్ఎస్ నాయకుడు సత్తినేని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతిని కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల సంఖ్యను విస్తరించాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు బీఎల్‌వోల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రాంతంలోని ఓట్లు ఒకే బూత్‌లోకి వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని, మొదటి ప్రాధాన్యత ఓట్లపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు అవసరమైన ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు రాకుండా, ఇప్పటినుంచే అవసరమైన చర్యలు చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల్లో సోలార్ ప్లాంట్లు

- ఈ నెల 22లోగా దరఖాస్తుకు అవకాశం

ముకరంపుర, జనవరి 31: సాగుకు అనుకూలంగా లేని, బంజరు భూముల్లో రైతులు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి మంచి ఆదాయం పొందవచ్చని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మేక రమేశ్ బాబు పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి, అర్హత గల రైతుల నుంచి టీజీ రెడ్కో పేర్ల నమోదు, ఆసక్తి వ్యక్తీకరణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు, దరఖాస్తు నమోదు కోసం www.tgredco.telangana.gov.in . వెబ్ సైట్‌లో లాగిన్ కావాలని కోరారు. ఈ నెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీజీ రెడ్కో డీజీఎం సెల్ నంబర్ 6304903933, జీఎం 9000550974 నంబర్లలో సంప్రదించి, సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు మహాసీమంతం

రామడుగు, జనవరి 31 : గోపాల్‌రావుపేటలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో గ్రామానికి చెందిన సుమారు 20 మంది గర్భిణులకు మహా సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సీమంతం వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దీనిలో భాగంగా గర్భిణులకు పూలు, పండ్లు, గాజులు, చీరలను సారెగా అందించారు. వేద పండితులతో ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావుతో పాటు మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజిరెడ్డి, జిల్లా మొదటి ఉప గవర్నర్ సింగరాజు కోదండరాం, రెండో గవర్నర్ మోర భద్రేశం, జోన్ చైర్మన్ గుర్రం బాపురెడ్డి, స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్ర ప్రభాకర్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ గోలి మధుసూదన్‌రెడ్డి, సెక్రటరీ రాంపెల్లి శ్రీనివాస్, కోశాధికారి పాకాల మోహన్, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, ముదుగంటి రాజిరెడ్డి, కోట్ల మల్లేశం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.13కోట్లు

తిమ్మాపూర్, జనవరి 31: మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.13కోట్ల పైచిలుకు నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో ఆయా మండలాల్లోని గ్రామాల్లో తొమ్మిది ప్రాంతాల్లో 33.09 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు చెప్పారు. అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు చేయించానని పేర్కొన్నారు.

కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

హుజూరాబాద్ టౌన్, జనవరి 31: హుజూరాబాద్ కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మైస సదానందం, గౌరవాధ్యక్షుడిగా గందె శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా ప్రతాప శ్రీనివాస్, వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కొలిపాక సాయిరాం, కొండూరి కిరణ్, కార్యదర్శిగా కందుల స్వామి పటేల్, కోశాధికారులుగా మైస కరుణాకర్, ఆకుల విక్రమ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కోలే బాబు, తుపాకుల శరత్, ఆకుల తిరుపతి, నాగరాజు, బావు రాజు, చింత శ్రీనివాస్, ఎర్ర వంశీ, భాస్కర్, సంపత్, సదానందం, దండబోయిన నాగరాజు, గడ్డం విశాల్, పప్పు రాజు, బోడ వెంకటేశ్, చిట్టి మల్ల రాజు, శ్యామ్, బండ రమేశ్‌ను ఎన్నుకున్నట్లు సదానందం వెల్లడించారు.

వినోద్ కృషితోనే స్మార్ట్‌సిటీ సాకారం

మాట్లాడుతున్న గులాం అహ్మద్ హుస్సేన్

- వెన్నుపోటు చరిత్ర మాజీ మేయర్ సునీల్‌రావుది
- ఊసరవెల్లి కంటే వేగంగా కండువాలు మార్చే పొలిటికల్ బ్రోకర్
- ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ధ్వజం

కలెక్టరేట్, జనవరి 31: మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కృషితోనే కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఎంపికైందని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సీనియర్ నాయకుడు అబ్బాస్ షమీ స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని దారుసలాంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, అన్నం పెట్టిన వారికి సున్నం పెట్టే చరిత్ర మాజీ మేయర్ సునీల్‌రావుది అని ధ్వజమెత్తారు. మొన్న దివంగత ఎమ్మెల్సార్‌కు, నిన్న పొన్నంకు, నేడు వినోద్‌కుమార్‌కు వెన్నుపోటు పొడిచి, స్వార్థ బుద్ధితో బీజేపీలో చేరిన నైజం ఆయనదని మండిపడ్డారు. అవినీతి అక్రమాలకు పాల్పడి సంపాదించిన సొమ్మును దాచుకునేందుకే బీజేపీలో చేరాడని దుయ్యబట్టారు. బండి సంజయ్ ఎంపీగా ఉండి చేసిందేమిటో చెప్పాలని మొన్నటి పార్లమెంటు ఎన్నికల వరకు పదే పదే డిమాండ్ చేసిన సునీల్‌రావు, నేడు ఆయన పంచన చేరి బండితోనే అభివృద్ధి జరిగిందంటూ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. తన రాజకీయ లబ్ధి కోసం సొంత సోదరుడి భార్యనే ఓడించిన ఆయన నీతి, జాతి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాడు స్కూటర్‌పై తిరిగిన ఆయనకు అనతికాలంలోనే ఆకాశహర్మ్యాలు, అత్యంత ఖరీదైన కార్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. పొలిటికల్ బ్రోకరిజంతోనే వందల కోట్ల ఆస్తులు సంపాదించి, వాటిని కాపాడుకునేందుకే ఊసరవెల్లిలా రంగులు మార్చుతున్నాడనే విషయం నగర ప్రజలందరికీ తెల్సిందేనన్నారు. మేయర్ పర్సనల్ ట్యాక్స్ పేరిట సొంత మనుషులతో ఏయే ఆపార్టుమెంటుల్లో ఎంతెంత దండుకున్నదీ ఆధారాలతో అవినీతిని బయటపెడుతామన్నారు. బండి సంజయ్ మెప్పు పొంది కరీంనగర్ బీజేపీలో రెండో స్థానం పొందేందుకే ఎంఐఎంపై అవాకులు, చవాకులు పేలుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. మేయర్‌గా ఐదేళ్లకాలంలో చేసిన అవినీతి అక్రమాలపై త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. దండుకున్న సొమ్మంతా తిరిగి కక్కిస్తామన్నారు. తమ పార్టీపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని, తమ సత్తాను రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చూపుతామన్నారు. అధికార పిచ్చితో బీజేపీలో చేరిన సునీల్ రావుకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని, గుండాగిరి, దాదాగిరితో బెదిరింపులకు భయపడేది లేదన్నారు. తమ పార్టీపై విమర్శలు చేసినందుకు టవర్‌సర్కిల్‌లో బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. సమావేశంలో ఆపార్టీ నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, నాయకులు ఖమ్రోద్దీన్, ఇబ్రహీం, అతిన, అఖిల్‌ఫిరోజ్, మాజిద్ హుస్సేన్, అలీ, అజర్‌దబీర్, అంజద్‌ఖాన్, ఆసిమ్, షాకిర్, మొహిసిన్, మొహియుద్దీన్, షకీల్‌ద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వాగేశ్వరిలో స్పోర్ట్స్ మీట్

తిమ్మాపూర్, జనవరి 31: మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ప్రతి విద్యార్థికీ చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమేనని చెప్పారు. క్రీడలకు కూడా కొంత సమయం కేటాయించాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రకాశ్‌రెడ్డి, వినోద్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, పోలు రమేశ్, రాము, వివిధ పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే నిరసనలు

వీణవంక, జనవరి 31: జర్నలిస్టుల ఇండ్ల మంజూరులో ప్రభుత్వం స్పందించకుంటే కులసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతామని తెలంగాణ రజకసంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ పూసాల సంపత్ హెచ్చరించారు. హుజూరాబాద్ జర్నలిస్టులకు కేటాయించిన స్థలంపై కోర్టులో ఉన్న కేసును విరమింపజేయడంతోపాటు, వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలని ప్రకటనలో కోరారు.

కుల ధ్రువీకరణ పత్రాలను అందించాలి

తెలంగాణచౌక్, జనవరి 31: స్థానిక రెవెన్యూ అధికారుల నుంచి కుల ధ్రువీకరణ పత్రాలను ఇప్పించాలని మాంగ్ కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. కుల ధ్రువీకరణ పత్రాల కోసం గ్రామాల నుంచి ప్రతి ఒక్కరూ డివిజన్ అధికారి వద్దకు రాలేకపోతున్నారని తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ మిత్రుల అండ

రామడుగు, జనవరి 31 : కిష్టాపూర్ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ గుర్తూరి రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబానికి 1995 బ్యాచ్‌కు చెందిన పోలీసు మిత్రుల బృందం లక్షా 90వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచింది. ఈ సందర్భంగా పోలీసు మిత్రులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం

కలెక్టరేట్, జనవరి 31 : భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సంస్థలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ చేసిన జిల్లాలోని పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. నగరంలోని ఫిలింభవన్‌లో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఉన్న 175 మంది పెన్షనర్లు హాజరై, తమ ఉద్యోగ కాలంలో చేపట్టిన బాధ్యతలు నెమరువేసుకున్నారు. విశ్రాంత జీవనంలో అనుభవాలు పరస్పరం పంచుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం ఏడు పదులు నిండిన పెన్షనర్లకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. సమ్మేళనానికి హాజరైన వారికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ ఉద్యోగ సంఘ నాయకుడు చెన్నమనేని వేణుగోపాలరావు, ఎన్.సత్యనారాయణ, టి.గంగారావు, కె.అంజయ్య, ఎ.రాజమౌళి, వడ్నాల విజయ్, వారాల మహేశ్, జిపిరాజు, మొగిలయ్య, నాగేశ్వర్‌రావు, వి.శ్రీనివాస్‌రెడ్డి, వడ్డె శ్రీరాంరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ పాలనను పోరాటాలతో ఎదుర్కొంటాం

తెలంగాణచౌక్, జనవరి 31: కేంద్రంలోని మతోన్మాద బీజేపీ పాలనను పోరాటాలతో ఎదుర్కొంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవనంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినాటి నుంచి దేశంలో మత ఘర్షణలు పెరిగాయన్నారు. నిత్యం దేశంలో మత పరమైన అల్లర్లు జరుగుతున్నాయంటే దానికి బీజేపీ అనుసరిస్తున్న మనువాద పాలనే కారణమని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు కాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

వాస్తు చూడబడును

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర॥ M. రాజేష్, సెల్ : 9502438614
NTK-337604

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెండింగ్ జీతాలు చెల్లించాలి

కరీంనగర్ రూరల్, జనవరి 31: ప్రభుత్వం నుంచి తక్షణమే పెండింగ్‌లో ఉన్న తమ జీతాలు ఇప్పించాలని ఉపాధిహామీ సిబ్బంది శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌కు వినతి పత్రం అందించారు. ప్రతి నెలా ఒకటో తేదీన తమ వేతనాలు అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శోభారాణి, పద్మ, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూరాబారాబాద్ టౌన్, జనవరి 31: తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగ పట్టభద్రులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, క్రీడాకారులను కలిసి పట్టభద్రుల మద్దతు కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎండీ మతిన్, పీడీ కే రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల బహిరంగ సభకు తరలిరావాలి

తెలంగాణచౌక్, జనవరి 31: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న లక్షల డప్పులు- వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు రగ్గుల వితరణ

వీణవంక, జనవరి 31: వాసవీ మాత ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో వాసవీక్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు. చలికాలం దృష్ట్యా స్థానిక పంచాయతీ కార్మికులకు రగ్గులు పంపిణీ చేశారు. వీకేఎస్‌పీ జమ్మికుంట, వాసవీక్లబ్, వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసవీక్లబ్ జెర్సీ రామిడి శ్రీధర్, ఆర్‌సీ అయిత రమాదేవి, క్లబ్ అధ్యక్షులు హరిబాబు, స్వాతి, అయిత శ్రీనివాస్, పున్నం, సాంబమూర్తి, నాగన్న, రమేశ్, శ్రీనివాస్, వేణు, రాజు, విజయలక్ష్మి, రవి, లాస్య, మాధవి, వెంకన్న, విశ్వంభర్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా'కు 846 దరఖాస్తులు

కరీంనగర్ రూరల్, జనవరి 31: కరీంనగర్ మండలంలోని రైతు భరోసా కోసం 846 దరఖాస్తులు వచ్చాయని ఏవో బీ సత్యం తెలిపారు. వాటిని వెంటవెంటనే ఆన్‌లైన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలి

తెలంగాణచౌక్, జనవరి 31: రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించాలని తెలంగాణ సంచార బైల్ కమ్మరి(ఫిసాడి) సంఘం జిల్లా అధ్యక్షుడు పవర్‌రాజు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. నగరంలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, 2022 సంవత్సరంలో కమాన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు చనిపోయారని, దీంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి చొరవ తీసుకొని బాధిత కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇందిరమ్మ ఇండ్లు అందించి ఆదుకోవాలని కోరారు.

పీటీఆర్ ప్రారంభం

ముకరంపుర, జనవరి 31: నగరంలోని టౌన్-7 సెక్షన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన 12.5 ఎంవీఏ పీటీఆర్‌ను శుక్రవారం ఎస్ఈ రమేశ్‌బాబు ప్రారంభించారు. వేసవిలో నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాకు పీటీఆర్‌ల సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈలు కే ఉపేందర్, రాజం, కాళిదాస్, ఏడీఈలు కిరణ్ కుమార్, ప్రశాంత, లావణ్య, ఏఈ సత్యనారాయణ, రమేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈవోల నియామకం

కమాన్‌చౌరస్తా, జనవరి 31 : కరీంనగర్ అర్బన్, కొత్తపల్లి ఎంఈవోలను నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వీ నరసింహారెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. కరీంనగర్ అర్బన్ ఎంఈవోగా భద్రయ్య, కొత్తపల్లి మండల ఎంఈవోగా ఆనందంకు పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

వాగేశ్వరిలో 'టెడ్ టాక్స్'

తిమ్మాపూర్, జనవరి31: మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో కరీంనగర్‌లోని పారమిత విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు 'టెడ్ టాక్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. బాడీ లాంగ్వేజ్, ఏఐ, సమాచార గోప్యత, ఆలోచనలకు విశ్రాంతి లేదు, నైపుణ్యమైన ఎంపిక, జీవనంపై కళల ప్రభావం అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఫిర్యాదు

మానకొండూర్, జనవరి 31: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న కోండ్ర కనకయ్య తనను ప్రధానోపాధ్యాయుడు కులం పేరుతో దూషిస్తున్నాడని శుక్రవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న తన భార్య కోండ్ర లక్ష్మిని కూడా దూషిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. హెచ్ఎంపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

ఇరుకుల్ల గ్రామ విలీనం వద్దు

కరీంనగర్ రూరల్, జనవరి 31: కరీంనగర్ మండల పరిషత్ చేగుర్తి ఎంపీటీసీ స్థానంలో ఇరుకుల్ల గ్రామాన్ని చేర్చొద్దని ఇరుకుల్ల మాజీ సర్పంచ్ జువ్వాడి మారుతి రావు జడ్పీసీఈవోకు వినతి పత్రం అందజేశారు. చేగుర్తి, ఇరుకుల్ల గ్రామాల మధ్య దాదాపు 7 కిలోమీటర్ల దూరం ఉంటుందని, గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఇరుకుల్లను చేగుర్తిలో కాకుండా, ఎలభోతారం ఎంపీటీసీ స్థానంలో విలీనం చేయాలని కోరారు.

ప్రాణం తీసిన ఆన్‌లైన్ రమ్మీ

బూస కార్తీక్ (ఫైల్)

శంకరపట్నం, జనవరి 31: ఆన్‌లైన్ రమ్మీ వ్యసనం ఓ యువకుడి ప్రాణం బలిగొంది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్దపాకకు చెందిన బూస శంకర్ కొడుకు కార్తీక్ (25) తండ్రితో కలిసి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. కాగా, గత నెల 28న మధ్యాహ్నం సమయంలో వ్యవసాయ పనులకు వెళ్లిన కార్తీక్ పురుగుల మందు తాగాడు. తర్వాత తన స్నేహితుడు జక్కుల రాజ్‌కుమార్‌కు ఫోన్ చేసి విషయం తెలుపగా, అతడు కార్తీక్ కుటుంబ సభ్యులకు చెప్పాడు. వెంటనే కార్తీక్‌ను జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గత నెల 30న రాత్రి 11:30 గంటల తర్వాత కార్తీక్ మృతి చెందాడు. కాగా, తన కొడుకు ఆన్‌లైన్ రమ్మీకి బానిసై డబ్బులు పోగొట్టుకొన్నాడని తండ్రి శంకర్ తెలిపాడు. దీంతో తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు. కాగా, కార్తీక్ ఆన్‌లైన్ గేమ్‌కు బానిసై ఆత్మహత్య చేసుకోవడంపై కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

గద్దర్ జయంతి వేడుకలు

తెలంగాణచౌక్, జనవరి 31: నగరంలోని తెలంగాణ చౌక్‌లో ప్రముఖ న్యాయవాది, ప్రజా మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గద్దర్ తన జీవితాన్ని పేద ప్రజల కోసం త్యాగం చేశాడని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే వాటిని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు గజ్జెల ఆనందరావు, శ్రీధర్, ఆనంద్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్, జనవరి 31: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకులు గద్దర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రజా కళాకారుడు శనిగరపు బాబ్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా రమేశ్

శంకరపట్నం, జనవరి 31: డీటీఎఫ్ మండల కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొప్పరాజు రమేశ్, ప్రధాన కార్యదర్శిగా గోపు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వీ రమేశ్, బీ వసంత, కార్యదర్శులుగా ఆర్ కుమారస్వామి, పీ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కేవీ రామేశ్వర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్‌